సురక్షతో సమస్యలు పరిష్కారం



కోట: లబ్ధిదారుకు సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

కోట: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారమవుతాయని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని చిట్టేడు, కేసవరంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మొబీన్‌బాషా, గురుస్వామి, ప్రసాద్, రఘురామయ్య, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ భవానీ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే సురక్ష లక్ష్యం

గూడూరురూరల్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. గూడూరు మండలంలోని కొండాగుంట సచివాలయంలో బుధవారం ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు యామిని, వైస్ ఎంపీపీ శ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీహరి, నాయకులు ఎం కృష్ణయ్య, వీ మస్తాన్‌రెడ్డి, సర్పంచ్ రమణమ్మ పాల్గొన్నారు.

సురక్షను సద్వినియోగం చేసుకోండి

నాయుడుపేట: మండలంలో జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి అన్నారు. పుదూరు, పూడేరు గ్రామాల్లో జగనన్న సురక్ష సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోని పౌరులందరూ తమకు కావాల్సిన సర్టిఫికెట్లు, సంక్షేమ పథకాలకు అవసరమైన అన్ని సర్టిఫికెట్‌లను జగనన్న సురక్ష కార్యక్రమంలో తీసుకునే సౌలభ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ ఓ కిషోర్‌యాదవ్, ఎంపీడీఓ శివప్రసాద్, సర్పంచ్‌లు శాంతమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు వరం

ఓజిలి: ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరిగే ఇబ్బందులు లేకుండా 11 రకాల సేవలను ఉచితంగా సత్వరమే అందించే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరం అని టాస్క్‌ఫోర్స్ అధికారి రవికుమార్ అన్నారు. మండలంలోని చిలమానుచేను సచివాలయం పరిధిలోని భువనగిరిపాళెం, పెదపరియ, చిలమానుచేను గ్రామాలకు చెందిన 713 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను బుధవారం అధికారులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందనివారిని గుర్తించి వారికి పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రజనీకాంత్, జేసీఎస్ కన్వీనర్ షేక్ ఖాదర్‌బాషా, ఎంపీటీసీ సభ్యుడు ప్రసాద్‌రాజు, సర్పంచ్‌లు సాయిరాం, హంసవేణి, సుధ, పీఓ ఉషారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుమన్‌రెడ్డి, ఏపీఎం నిర్మలమ్మ, ఈఓపీఆర్డీ సిరాజ్‌బాషా, నాయకులు రాంప్రసాద్‌రాజు, వెంకటేష్‌రాజు, పోలయ్య పాల్గొన్నారు.

సమస్యలు సత్వర పరిష్కారానికే..

సూళ్లూరుపేట రూరల్: ప్రజా సమస్యలు సత్వర పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం ముందుకు తీసుకొచ్చారని ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కోటపోలూరులో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. 346 కులధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు 350, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ 1, డెత్, బర్త్ సర్టిఫికెట్లు -3, రేషన్ కార్డుల సమస్యలు 18, వివిధ రకాల సమస్యలపై జగనన్న సురక్ష టోకన్స్ 706, సీసీఆర్‌సీలు 40 సమస్యలకు పరిష్కారం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కన్నంబాకం, ఎంపీడీఓ ప్రమీలారాణి, వైఎస్సార్ సీపీ నాయకులు అల్లూరు రమేష్‌రెడ్డి, బద్దెపూడి మోహన్‌రెడ్డి, సర్పంచ్ అరుణ, కిలివేటి సుమతి పాల్గొన్నారు.

ప్రజల అండదండలే జగన్‌కు శ్రీరామరక్ష

నాయుడుపేటటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రజల అండదండలే శ్రీరామరక్షగా నిలస్తాయని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట మున్సిపాలిటీలోని రాజగోపాలపురం సచివాలయాలనికి సంబంధించి పాత బస్టాండ్ వద్ద బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు సీఎం ఇచ్చిన నవరత్నాల హామీలను 99 శాతం వరకు నేరవేర్చారన్నారు. ప్రజలకు వంద శాతం న్యాయం చేయాలన్న తలంపుతో జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చేశారని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, కమిషనర్ శ్రీనివాసరావు, తహసీల్దార్ రాజేంద్ర, వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, నాయకులు కే రాజారెడ్డి, జేసీఎస్ అర్బన్ కన్వీనర్ సీ కుమార్, కౌన్సిలర్లు కే అశోక్ కుమార్, బంగారుబాబు, ఆర్ సరిత, టీ మణి తదితరులు పాల్గొన్నారు. కాగా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజగోపాలపురం, ఎంఆర్ నగర్ సచివాలయాలకు సంబంధించి బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులు 1,037 సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.



నాయుడుపేటటౌన్: సర్టిఫికెట్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య



నాయుడుపేట: మాట్లాడుతున్న ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి



సూళ్లూరుపేట రూరల్: ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమారెడ్డి

క్లుప్తంగా

పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం



వెంకటగిరి: స్థానిక ఆర్‌వీఎం ఉన్నత పాఠశాలలో 1983–84 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ సాయికృష్ణయాచేంద్ర తెలిపారు. బుధవారం ఆ పాఠశాల్లో జరిగిన కార్యక్రమంలో 1983–84 బ్యాచ్ విద్యార్థులు డిజిటల్ టీవీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు డిజిటల్ క్లాసుల బోధనకు ఉపయోగపడే టీవీని అందించడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్ విద్యార్థులు కరుణాకర్, నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి



కలువాయి: మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్ రెడ్డి సూచించారు. కలువాయి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రెవెన్యూ, విద్య, వ్యవసాయ, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య, ఐసీడీఎస్ తదితర శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీదేవి, ఎంపీడీఓ నారాయణ, తహసీల్దార్ జి.స్వర్ణ పాల్గొన్నారు.

సకాలంలో పూర్తి చేయాలి



పెళ్లకూరు: అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన నూతన భవనాల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయలక్ష్మి అన్నారు. బుధవారం నాడు-నేడు పథకం కింద చెంబేడు, అర్ధమాల గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న నూతన భవనాలను ఆమె పరిశీలించారు. అనంతరం చిల్లకూరులో భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ఆమె వెంట సీడీపీఓ ఉమామహేశ్వరి, సిబ్బంది ఉన్నారు.

ఉత్తమ సేవలతోనే సత్ఫలితాలు



పెళ్లకూరు: అత్యుత్తమ సేవలతోనే సత్ఫలితాలు, మంచి గుర్తింపు లభిస్తుందని తాళ్వాయిపాడు జెడ్పీ హైస్కూలు హెచ్‌ఎం చలంబాబు పేర్కొన్నారు. బుధవారం జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి కాపులూరుకు బదిలీపై వెళ్లిన హెచ్‌ఎం చలంబాబుకు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలంబాబుకు శాలువ కప్పి, సత్కరించారు. హెచ్‌ఎంలు దొరస్వామి, సుబ్రమణ్యం, మాజీ సర్పంచ్ అనురాధ, శ్రీనివాసులు, రామకృష్ణ, భాస్కర్, బాలయ్య, పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

చిల్లకూరు: మండలంలోని ఓడూరు సమీపంలో పేకాట స్థావరంపై దాడులు చేసి, 9 మందిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ గోపాల్ తెలిపారు. ఎస్‌ఐ కథనం మేరకు.. ఓడూరు సమీపంలో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు రహస్య సమాచారం అందింది. దీంతో ఎస్‌ఐ గోపాల్ తన సిబ్బందితో కలసి ఆ ప్రాంతంలో దాడులు చేశారు. ఆ సమయంలో అక్కడ పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ 17,450 నగదు, ఐదు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

వ్యాధిగ్రస్తులను గుర్తించాలి



గూడూరు: టీబీ, లెప్రసీ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి సకాలంలో వైద్యం అందజేసేలా చూడాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా లెప్రసీ, టీబీ నివారణాధికారిణి డాక్టర్ అరుణ సులోచనాదేవి పేర్కొన్నారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలోని ఏఆర్‌టీ, ఐసీటీసీ, టీబీ కేంద్రాలను బుధవారం ఆమె పరిశీలించారు. అనంతరం రెండో పట్టణంలోని యూపీహెచ్‌సీలను పరిశీలించారు. తరువాత సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో వైద్యులు సౌజన్య, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

టీచర్లకు శిక్షణ ప్రారంభం

కోట: వాకాడు, కోట, చిట్టమూరు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని డీఈఓ శేఖర్ పరిశీలించారు. అనంతరం ఆయన ఎంఈఓ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిప్యూటీ డీఈఓ శివప్రసాద్‌రెడ్డి, ఎంఈఓ మస్తానయ్య పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

దొరవారిసత్రం: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోరారు. బుధవారం తనియాలి సచివాలయం పరిధిలోని బూదూరు, కొత్తకండ్రిగ, కమ్మకండ్రిగ, తనియాలి ఎస్టీ కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటివరకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరించి బుక్‌లెట్‌లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల కష్టనష్టాలు తెలిసిన వ్యక్తి అని, అందుకే సంక్షేమ క్యాలెండర్ ప్రకారం ప్రతి లబ్ధిదారుడికీ పథకాలు క్రమం తప్పకుండా పథకాలు అందించారన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ గ్రామాల్లో అభివృద్ధి బాటలు కళ్లేదుటే కనిపిస్తున్నా అభివృద్ధి ఎక్కడ జరిగిందంటూ డప్పులు కొట్టుతున్నారన్నారు. అనంతరం తనియాలి ఎస్టీ కాలనీలో సుమారు రూ.9 లక్షలు వ్యయంతో ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్లను ఎమ్మెల్యే కిలివేటి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెంగాళ్లమ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ డీ బాలచంద్రారెడ్డి, మండల కన్వీనర్ ఈ శ్రీనివాసులరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రమేష్, సివిల్ సప్లయ్ డైరెక్టర్ భారతి, నాయకులు భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రమణారెడ్డి, ముస్వామినాయుడు, సురేష్‌రెడ్డి, వెంకటరమణయ్య, సర్పంచ్‌లు మధురెడ్డి, సుబ్బమ్మ, పాల్గొన్నారు.

బాధ్యతగా పని చేయాలి



బీఎల్‌ఓలతో సమీక్షిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ

చిల్లకూరు: ఓటర్ల నమోదు, తొలగింపు సమయంలో బీఎల్వోలు బాధ్యతగా పని చేయాలని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన బూత్ లెవల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలను ప్రతి నెలలో ఒకసారి తనిఖీ చేసి, మరణించిన వారు, వివాహం చేసుకుని బయటకు వెళ్లిన వారి పేర్లను తొలగించే సమయంలో వారి కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు. కొంత మంది యువతులు వివాహాలు చేసుకుని, బయట ప్రాంతాల్లో ఉన్నప్పటికీ వారి కుటుంబ సభ్యులు తమ బిడ్డ ఇక్కడే ఉందని, ఓటుహక్కు కూడా ఇక్కడే ఉండాలని పట్టుపడుతున్నారని, అయితే వాటిని తొలగింపు చేయడం ఉత్తమమన్నారు. ఫారం-6లో పూర్తి చేసిన వాటిని రెవెన్యూ కార్యాలయానికి చేర్చాలని అన్నారు. ఆన్‌లైన్‌లో ఓటు హక్కు నమోదు చేసుకుంటే అందుకు తగిన రశీదు తీసుకుని ఇస్తే దానిపై జాబితాలో పేరు వస్తుందని అన్నారు. సమావేశంలో ఎంపీడీఓ నిర్మ లాదేవి, ఆర్‌ఐ రమ్యస్వాతి తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన పూర్తి చేయండి



బీఎల్వోలతో సమీక్షిస్తున్న తహసీల్దార్

పెళ్లకూరు: మండలంలోని 13 సచివాలయాల పరిధిలో వచ్చే జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులందరినీ ఓటరుగా నమోదు చేయాలని తహసీల్దార్ రామయ్య సూచించారు. బుధవారం రెవెన్యూ కార్యాలయంలో బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల మృతి చెందిన వారిని, నివాస ప్రాంతాలను శాశ్వతంగా వదిలి వెళ్లిన వారిని గుర్తించి జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తొలగింపు జాబితాను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అర్హులైన యువతీ, యువకులు స్థానిక గ్రామ సచివాలయాల్లో ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

ఓజిలి: మండల తహసీల్దార్‌గా ఏ శివరామసుబ్బయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన తహసీల్దార్‌కు డీటీ సాయిప్రియాంక, సిబ్బంది స్వాగతం పలికి శాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. ఈయన డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఓజిలికి వచ్చారు. అనంతరం వీఆర్వోలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు.

కండలేరులో 21,452 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం నాటికి 21,452 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగ కాలువకు 1,950 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 50, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 60, లోలెవల్ స్లూయిస్‌కు 120 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బ్యాంక్‌లో విచారణ

కోట: చిట్టేడులోని ఓ బ్యాంక్ శాఖలో బుధవారం బ్యాంక్ విజిలెన్స్ అధికారులు విచా రణ జరిపారు. ఖాతాదారులు తాకట్టు పెట్టిన బంగారం విషయంలో అప్రైజర్ అంకయ్య పలు అవకతవకలకు పాల్పడినట్లు ఖాతాదారుల నుంచి ఫిర్యాదు లు అందిన క్రమంలో విచారణ జరిపినట్లు అధికారులు తెలిపారు. ఖాతాదారులకు నష్టం చేకూర్చిన అంకయ్యపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ తరువాతే పూర్తి వివరాలు అందజేస్తామన్నారు.

కనులపండువగా శ్రీవారి కల్యాణం

వెంకటగిరి: పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం స్వామివారి కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. స్వామివారి జన్మనక్షత్రమైన శ్రావణ నక్షత్రం సందర్భంగా కల్యాణోత్సవాన్ని నిర్వ హించినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కమిటీలు వేయాలి

చిల్లకూరు: ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో ఫీజుల నియంత్రణకు తల్లిదండ్రులు, విద్యార్థులతో కమిటీలు వేయాలని ఏబీవీపీ నాయకులు కోరారు. ఏబీవీపీ నాయకులు ఆధ్వర్యంలో చింతవరంలో ఏబీవీపీ నాయకుల ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ చేయించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల నుంచి ఫీజులు ముక్కుపిండి వసూలు చేస్తున్నారని, దీనిని నియంత్రించాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాజేంద్ర, ప్రవీణ్, మణి, పవన్, ఉదయ్, కార్తీక్, ఆకాష్, సమీ,శివ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల సీట్ల భర్తీలో అక్రమాలు

వెంకటగిరి: గురుకులంలో నిబంధనలకు విరుద్ధంగా సీట్ల భర్తీ చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ గద్దల మునెయ్య కోరారు. పట్టణంలోని ఐక్యవేదిక కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ గురుకుల విద్యాలయాల్లో సీట్ల భర్తీ విషయంలో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఈ నెల 10వ తేదీ తిరుపతి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ లబ్ధి



లబ్ధిదారుకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: ప్రతి గడపకూ సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూరిందని ఆ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని 9వ వార్డు పరిధిలో ఏకలవ్యనగర్, ఆర్టీసీ కాలనీ ప్రాంతాల్లో ఆ వార్డు కౌన్సిలర్ కందాటి కళ్యాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ తదితరులతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్‌లు అందజేశారు. వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్ సురేష్ రెడ్డి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు శివకుమార్, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, నాయకులు చిట్టేటి హరికృష్ణ, నాగయ్య, కడప బ్రహ్మయ్య, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పట్టణ జి ఢిల్లీబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ పి రామారావు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం

సైదాపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సైదాపురం మండలం రామసాగరం పంచాయతీలోని తూర్పుపూండ్ల మెయిన్, ఎస్టీ, ఎస్సీ కాలనీలలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్‌ల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీ నర్ రవికుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు శివకుమార్, సర్పంచ్ వెంకటరత్నమ్మ, ఎంపీటీసీ సభ్యుడు నాగరాజాగౌడ్, నేతలు వీ ప్రభాకర్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాజశేఖర్‌నాయుడు, నాగారాజా నాయుడు, రాజమోహన్‌నాయుడు, మాలకొండారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సైదాపురం: రామసాగరంలో లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి

సీఎం దృష్టికి వెంకటగిరి అభివృద్ధి కార్యాచరణ



సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నేదురుమల్లి

వెంకటగిరి: నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టి తీసుకెళ్లినట్లు వైఎస్సార్ సీపీ వెంక టగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి బుధవారం మీడియాకు తెలిపారు. మంగళవారం చిత్తూరు పర్యటనకు వచ్చిన సమయంలో సీఎంని నేదురుమల్లి ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలసి నియోజక వర్గ అభివృద్ధిపై చర్చించారు. అనంతరం మ ర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాలు అందజేశారు. నేదురుమల్లితో పాటు స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, పార్టీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, నేతలు కల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రావి దేవికా చౌదరి, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, నక్కా వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కూలీల సంఖ్య పెంచండి

చిల్లకూరు: ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీల సంఖ్యను గణనీయంగా పెంచాలని ఏఈఓ గిరిబాబు సూచించారు. మండల ఉపాధి కార్యాలయంలో బుధవారం క్షేత్ర సహాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 30 పంచాయతీల్లో ప్రతి రోజూ సుమారు 4 వేల మంది కూలీలు పనులకు వస్తున్నారన్నారు. అయితే డ్వామా పీడీ ఆదేశాల మేరకు ప్రతి రోజూ సుమారు 5 వేలకు పైగా కూలీలకు పనులు కల్పించాలన్నారు. చిన్నపాటి వర్షం వస్తే కూలీలను పనులకు తీసుకెళ్లకుండా నిలిచిపోవడం బావ్యం కాదన్నారు. ప్రతి ఒక్కరికీ పని కల్పించాల్సిన బాధ్యత క్షేత్ర సహాయకులదేనన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయండి



అదనపు భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

గూడూరు: ఆక్రమణలను వెంటనే తొలగించి, పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఐసీఎస్ రోడ్డులో ఫ్లైఓవర్‌కు సంబంధించి స్టార్టింగ్ పాయింట్, సర్వీసు రోడ్లు, డ్రైనేజీలకు సంబంధించి ప్లానింగ్ మ్యాప్‌ను ఆయన అధికారులతో కలసి బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఫ్లైఓవర్‌ను తొమ్మిది నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఎం సతీష్‌రెడ్డి, బీ గోపీయాదవ్, మురళి, అజీజ్ తదితరులున్నారు.

విద్య, వైద్యానికి పెద్దపీట

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, విద్యతోపాటు వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. ఏరియా ఆస్పత్రి ఆవరణలో రూ.22 కోట్లతో నిర్మాణ దశలో ఉన్న భవనాలను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే సమ సమాజ స్థాపన సాధ్యమని, ఆరోగ్యవంతమైన సమాజంతోనే రాష్ట్రాభివృద్ధి అనే నినాదంతోనే ఆయన ఆ రెండు రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఆయన వెంట రూరల్ సీఐ దశరథరామారావు తదితరులున్నారు.

ముస్లిం మైనారిటీల అభ్యున్నతి జగన్‌తోనే సాధ్యం



హమ్ సబ్ జగన్‌కే సాథ్ ఆవిష్కరించిన వక్ఫ్‌బోర్డు రాష్ట్ర చైర్మన్ ఖాదర్‌బాషా సాహెబ్ తదితరులు

నాయుడుపేటటౌన్: ముస్లిం మైనారిటీల అభ్యు న్నతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వక్ఫ్ బోర్డు చైర్మన్ వీ ఖాదర్‌బాషా సాహెబ్ అన్నారు. నాయుడుపేట పట్టణంలోని అమీర్‌షావలీ మసీదు ఆవరణలో బుధవారం ఆయన మున్సిపల్ వైస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, వక్ఫ్‌బోర్డు తిరుపతి జిల్లా చైర్మన్ షేక్ సిరాజ్, డైరెక్టర్లు, ముస్లిం మతపెద్దలతో కలసి హర్ దిల్‌మే వైఎస్సార్, హమ్ సబ్ జగన్ కే సాథ్ అనే పేరుతో మైనారిటీల సంక్షేమ పథకాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ గతంలో చంద్రబాబు మోసపూరిత పాలన, నేడు జగనన్న ప్రజా సంక్షేమ పాల న వ్యత్యాసలను ప్రజలకు వివరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం మైనారిటీలతో భేటీ అవుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు 5600కు పైగా మసీదులను సందర్శించామని తెలిపారు. అంతకుముందు పట్టణంలోని అమీర్‌షావలీ దర్గాలో ఖాదర్‌బాషా స్థానిక నాయకులతో కలసి ప్రార్థనలు చేశారు. అనంతరం స్థానిక ముస్లింలు ఖాదర్‌బాషాను సత్కరించారు. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు డైరెక్టర్లు షరీఫ్, నిషానా సుల్తానా, పీ తాజుద్దీన్, అబ్దుల్, లతీఫ్, స్థానిక నాయకులు షబ్బీర్,నిజాం,సుబాన్, రఫీ, రఫీద్ పాల్గొన్నారు.

ఓటుహక్కు కల్పించండి



మాట్లాడుతున్న కోదండరామిరెడ్డి

వెంకటగిరి: నియోజకవర్గంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని జిల్లా రెవెన్యూ అధికారి, నియోజకవర్గ ఎన్నికల రిట్నరింగ్ అధికారి కోదండరామిరెడ్డి తెలిపారు. స్థానిక ఎస్ఎల్ఆర్ కల్యాణ మండపంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోని బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 18 ఏళ్లు నిండిన వారు 30 వేల మంది ఉంటే ఇప్పటి వరకు 15 వేల మందిని మాత్రమే ఓటర్లుగా నమోదు చేయడం ఏమిటని అధికారులపై విరుచుకుపడ్డారు. ఓటర్ల జాబితాలో ఇంటి నంబర్ పక్కాగా ఉండేలా చూడాలన్నారు. ఎన్‌ఆర్‌ఐలకు కూడా ఓటుహక్కును కల్పించాలన్నారు. ఓటరు జాబితాల్లో సవరణలు ఉంటే సరి చేయాలని తెలిపారు. ఆర్డీఓ కిరణ్‌కుమార్, కమిషనర్ రామయ్య, తహసీల్దార్ పద్మావతి పాల్గొన్నారు

ప్రమాదాల నివారణకు చర్యలు

గూడూరు: స్కూలు బస్సుల ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆర్టీఓ ఆదినారాయణ పేర్కొన్నారు. స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని స్కూళ్ల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించామని, అలాగే డ్రైవర్లకు కూడా ప్రమాదాల నివారణకు సూచనలిచ్చామన్నారు. అక్రమ రవాణా చేస్తున్న పలు వాహనాల యజమానుల నుంచి రూ.4 లక్షలు జరిమానా విధించామన్నారు.